హర హర మహాదేవ.. శంభో శంకర

అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

- శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు
- తెల్లవారుజాము నుంచే పుణ్యస్నానాలు
- శివాలయాలకు పోటెత్తిన భక్తులు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా మండలాల్లోని ఉన్న శివాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలను భక్తులు శనివారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయాల వద్ద ఉన్న నదులలో భక్తులు పుణ్యస్నానాలను ఆచరించి శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేశారు. వేకువజాము నుంచే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక అర్చనలు, అభిషేక పూజలు నిర్వహించారు. హరహర మహాదేవ శంభో శంకర, ఓం నమఃశివాయ అంటూ భక్తులు శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్


ముదిగొండ: వల్లాపురంలో మున్నేరు ప్రాంతాన పోటెత్తిన భక్తులు


మధిరలో పూజలు నిర్వహిస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి కుటుంబం


ఎర్రుపాలెం: పెద్దగోపవరంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు, పాల్గొన్న భక్తులు


వైరారూరల్: మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న పీసీసీ సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్


కల్లూరు రూరల్: ఆలయంలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య


సత్తుపల్లిటౌన్: శివలింగానికి పూజలు చేస్తున్న ఏసీపీ రామానుజం


తల్లాడ: నూతనకల్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు


తల్లాడ: రామలింగేశ్వర స్వామి దేవాలయంలో..


వైరారూరల్: ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి దంపతులు


సత్తుపల్లి: గంగారం బెటాలియన్‌లో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం


సత్తుపల్లిరూరల్: కాకర్లపల్లి శివాలయంలో కిటకిటలాడుతున్న భక్తులు


కొణిజర్ల: శివాలయంలో అభిషేకం నిర్వహిస్తున్న పూజారులు


వైరారూరల్: మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్, మంజుల దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ


వేంసూరు: చెన్నరాయుడు సేవ నిర్వహిస్తున్న భక్తులు


కొణిజర్లలోని శ్రీమాన్ మహాదేవాలయంలో కట్టుభోగ లింగేశ్వర స్వామికి హారతి ఇస్తున్న పూజారి


వైరారూరల్: శివలింగానికి అభిషేకం చేస్తున్న అర్చకులు


ఏన్కూరు శివాలయంలో..


మధిర: జాతరలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న పొంగులేటి అభిమానులు


ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో..


కారేపల్లి: కోటిలింగాల జాతరలో బారులు తీరిన భక్తులు

క్లుప్తంగా

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం


వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో శనివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండగగా నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర, గోవిందమాంబ విగ్రహాలను పీఠలపై ఉంచి కల్యాణం నిర్వహించారు. ముందుగా విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శివాలయంలో బీజేపీ నాయకుల పూజలు


వైరా శివాలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

వైరా: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వైరా శాస్తానగర్‌లోని శ్రీ హరి హర సుత అయ్యప్ప స్వామి క్షేత్రంలోని శివాలయంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు ఏలే భద్రయ్య, జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్ తొగాడియా, పట్టణ ప్రధాన కార్యదర్శి మనుబోలు వెంకటకృష్ణ, పాపగంటి నరేష్‌లు పూజలు నిర్వహించారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

సత్తుపల్లిటౌన్: మహాశివరాత్రి, శనిత్రయోదశి పర్వదినం సందర్భంగా సత్తుపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వెంగళరావునగర్‌లో గల శ్రీభ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో శనివారం భక్తులకు పులిహోర ప్రసాదం, మజ్జిగను వితరణగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు పోకూరి కృష్ణప్రసాద్, గుడిమెట్ల ప్రసాద్, వనమా నరేష్, గంగిశెట్టి గంగాధర్ జగదీష్, పోలిశెట్టి శివకుమార్, సోమిశెట్టి శ్రీధర్, గుండు ఉమా, గిరిగోవర్ధన్ పాల్గొన్నారు.

లూర్ధుమాత ఉత్సవాలను విజయవంతం చేయండి

తల్లాడ: మండలంలోని లూర్ధుమాత చర్చిలో నెల 20న సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించబడతాయని చర్చి ఫాదర్ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే మహా ప్రదర్శన, అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. శనివారం చర్చిలో సిల్వర్ జూబ్లీ వేడుకల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ వేడుకలకు వరంగల్ బిషప్ ఉడుముల బాల, పలువురు ఫాదర్లు హాజరువుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


సిల్వర్ జూబ్లీ వేడుకల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఫాదర్ సురేష్, కమిటీ సభ్యులు

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న మస్తాన్

ఖమ్మంమయూరిసెంటర్: మధిరలోని మహాత్మా జ్యోతిపూలే గురుకులంలో పదో తరగతి విద్యార్థినులను కొట్టిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి.మస్తాన్ డిమాండ్ చేశారు. నగరంలోని లెనిన్‌నగర్ ఎస్డీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భోజనం బాగా లేదని చెప్పినందుకు విద్యార్థినులను కొట్టడం గర్హనీయమని పేర్కొన్నారు. బీసీ గురుకులాలపై అధికారుల పర్యవేక్షణ కరువవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ఇకనైనా ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు సాగర్, ఆర్కే, యువతేజ, జీవన్, రవికృష్ణ, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మం, ఏపీ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, ఆలయ చైర్మన్ సిలివేరు వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ అక్కిరెడ్డి, మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డిలు ప్రారంభించారు. బనిగండ్ర పాడులోని శ్రీదుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో తిరునాళ్ల వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారి కల్యాణాన్ని సాంప్రదాయబద్ధంగా అర్చకులు కాశావఝుల నర్సింహమూర్తి జరిపించగా భక్తులు కన్నులపండువగా తిలకించారు.


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

రోడ్లు అధ్వానం.. ప్రయాణం నరకం


వాగు పక్కన రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారిన దృశ్యం

తల్లాడ: తల్లాడ – అన్నారుగూడెం వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. మెటల్ రోడ్డుగా ఉన్న ఈ రోడ్డు గుంటలు ఏర్పడి రాక పోకలకు అంతరాయం కల్గుతుంది. తల్లాడ రాష్ట్రీయ రహదారి కేతినేని థియేటర్ పక్క నుంచి వెళ్లే ఈ రోడ్డు గుంటల మయంతో పాటు రోడ్డుకు రెండు వైపులా కంపచెట్లు, పిచ్చి చెట్లు మొలిచాయి. ఈ రోడ్డులో తల్లాడ మేజర్ పంచాయతీ డంపింగ్ యార్డ్, బీసీ కులాలకు చెందిన రెండు శ్మశాన వాటికలున్నాయి. అంతేకాకుండా రైతుల పొలాలు రెడ్డుకిరువైపులా ఉన్నాయి. దీంతో వారు రాకపోకలు సాగించాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. త్వరగా ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చి రైతులు, గ్రామప్రజల ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

దరఖాస్తు చేసుకోండి

సత్తుపల్లి: మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఇళ్లు నిర్మించుకున్న వారు జీఓ నంబర్ 58, 59 కింద ఈ నెల 20న సత్తుపల్లి తహసీల్‌లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రైతులు ఆటో స్టార్టర్లు తొలగించాలి

వేంసూరు: రైతులు తమ పంట పొలాల్లోని విద్యుత్ మోటర్లకు ఆటో స్టార్టర్లను తొలగించాలని రాయుడుపాలెం ఏఈ జొన్నలగడ్డ అనీల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆటో స్టార్టర్ల వల్ల సాగు నీరు వృథా అవ్వడంతో పాటు, విద్యుత్ సైతం నిరుపయోగం అవుతుందని తెలిపారు. ఆటో స్టార్టర్ల బదులు కెపాసిటర్లు వాడుకోవాలని సూచించారు.

నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

మధిర: ఎలాంటి అనుమతి లేకుండా జిల్లాలో నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో కార్పొరేట్ సంస్థ బ్రాంచ్‌ల ఏర్పాటుతో చిన్న స్కూళ్లు మూతపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాగా, నారాయణ సంస్థ బాధ్యులు అనుమతులు తీసుకోకపోవడమే కాక తల్లిదండ్రుల నుండి పెద్దమొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆర్థిక సాయం


ఏడుకొండలకు నగదు అందిస్తున్న దృశ్యం

బోనకల్: మండలంలోని జానికీపురం గ్రామంలో బ్రెయిన్ కేన్సర్‌తో బాధపడుతున్న గద్దల ఏడుకొండలకు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయం శనివారం అందజేశారు. సంస్థ సభ్యుడు ఉపేందర్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన ఏడుకొండలకు ఇలాంటి ప్రాణాంతక జబ్బు రావడం బాధాకరమన్నారు. దాతలు ముందుకు వచ్చి సాయమందించాలన్నారు.

అరకొర సదుపాయాలు

- స్నానాల ఘాట్ వద్ద మహిళా భక్తుల ఇక్కట్లు
- జాతర ప్రాంగణంలో యథేచ్ఛగా మద్యం విక్రయాలు
- చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు


మద్యం విక్రయిస్తున్న దృశ్యం


దుస్తులు మార్చుకునే గది వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్న దృశ్యం

వైరారూరల్: ఏడాదికి ఒకసారి వచ్చే మహాశివరాత్రి జాతరలో పుణ్యస్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకోని శివపార్వతులు అనుగ్రహం పొందాలని కోటి ఆశలతో స్నానాల లక్ష్మీపురం జాతరకు వచ్చిన భక్తులకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరాశే ఎదురైంది. జాతర ప్రాంగణంలో సదుపాయాలు కల్పించకపోవడంతో భక్తులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు సరిపడ నీరు లేక మురికి నీటిలోనే స్నానాలు ఆచరించాల్సి వచ్చింది. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ఒకే గది ఏర్పాటుచేయడం గమనార్హం. ఇక గ్రీన్ మ్యాట్లతో మరో నాలుగు గదులు ఏర్పాటు చేసినా ఏ మూలకు సరిపోలేదు. ఏటా ఇదే సమస్య పునరావృతం అవుతున్న దేవాదాయశాఖ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం విమర్శలకు తావిచ్చింది. అలాగే దర్శనం టికెట్ల కౌంటర్‌ను ఆలయ ప్రవేశద్వారం వద్ద ఏర్పాటు చేయడంతోఇబ్బందులు ఎదురయ్యాయి. అంతే కాకుండా జాతర ప్రాంగణంలో పలుచోట్ల విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఏదెమైనా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా జాతరలో దేవాదాయశాఖ అధికారులు నామమాత్రపు సౌకర్యాలతో చేతులు దులుపుకున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.

అటెన్షన్ ప్లీజ్

హైవే పక్కన రాళ్లతో ఇక్కట్లు



కల్లూరులో నేషనల్ హైవే అథారిటీస్ ఆధ్వర్యాన ఇటీవల కొత్తగా రోడ్డు నిర్మించారు. అయితే, రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్‌తో నింపాల్సి ఉండగా.. రాళ్లతో కూడిన గ్రావెల్ వేశారు. దీంతో వాహనదారులు.. ముఖ్యంగా ద్విచక్ర వాహనచోదకులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొందరు వాహనాదారులు స్కిడ్ అయి కింద పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రాళ్లను తొలగించి గ్రావెల్‌తో నింపించాలని కోరుతున్నారు.

- కల్లూరు

ప్రశ్నించాల్సిన అధికారి : హరికృష్ణ, ఏఈఈ, ఎన్‌హెచ్
సెల్ నంబర్ : 7997607700

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 9959124151 | మధిర సిహెచ్. వీరబాబు - 9849864638
పాలేరు ఎం. రామకృష్ణ - 8522039990 | సత్తుపల్లి జి. బాబు - 7997958225
వైరా ఎ. రమేష్ - 9059115968 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి – పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమన శుభాకాంక్షలు అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

ఎన్. నాగశేషు - 99122 20600
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎన్. శేషయ్య - 99121 99148
ఎస్.కె. పాషా - 97054 44182
పి.నందకుమార్ - 90102 99957